క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

కురిచేడు: గణపతి నవరాత్రుల్లో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మండలంలోని పొట్లపాడు గ్రామానికి చెందిన చమిడిశెట్టి శ్రీను కుటుంబానికి దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ప్రారంభించేందుకు గ్రామానికి వచ్చిన ఆయన నూతన సచివాలయ భవనంలో శ్రీను కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ప్రమాదవశాత్తు కటుంబ పెద్ద మృతి చెందడంతో కుటంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందించిన సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు.

జగనన్న గోరుముద్ద రుచిగా ఉండాలి

పుల్లలచెరువు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న జగనన్న గోరు ముద్ద రుచిగా ఉండాలని ఎంఈవో శామ్యూల్‌జాన్ అన్నారు. మంగళవారం మండలంలోని మానేపల్లి పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను రికార్డులు పరిశీలించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు అందజేసే జగనన్న గోరుముద్ద రుచి, శుచిగా ఉండాలన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలన్నారు.

ఎంపీడీఓగా కుసుమకుమారి

కురిచేడు: స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా దర్శి ఎంపీడీఓ కుసుమకుమారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ జాలిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేసిన శంకరరావును ముండ్లమూరుకు వెనక్కు పంపారు. కుసుమ కుమారి బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

త్రిపురాంతకం: అప్పుల బాధతో రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని విశ్వనాథపురానికి చెందిన కటికి రమణయ్య (54) ఎకరాన్నర పొలంలో వేసిన పంట దెబ్బతిని నష్టపోయాడు. గత రెండేళ్లుగా వేసిన పంటలూ నష్టాలనే మిగల్చడంతో రూ.5 లక్షల వరకు అప్పుల పాలయ్యాడు. సాగర్ కాలువ సమీపంలో కొండ వద్ద పురుగు మందు తాగి మృతి చెందాడు. అటుగా వెళ్లిన గ్రామస్తులు, పశువుల కాపరులు గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయాన్ని పోలీసులకు తెలిపారు.

కంచిపల్లె వీఆర్‌ఏ మృతి

గిద్దలూరు రూరల్: మండలంలోని కంచిపల్లెలో విధినిర్వహణలో ఉన్న వీఆర్‌ఏ కాశీపతి (55) అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఆయన మృతిపై గిద్దలూరు తహసీల్దార్ డి.సీతారామయ్య, డీటీ సుబ్బారావు, ఆర్‌ఐ హనుమంతరావుతో పాటు వీఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు వైపీ రంగయ్య, వీఆర్‌ఏల సంఘ నాయకులు అంజి వచ్చి కాశీపతి భౌతికదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.15 వేలు మట్టి ఖర్చుల కింద అందజేశారు.

రామశరణ్‌శర్మ గురూజీ ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న గురూజీ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొండ మీద లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో చాముండేశ్వరి దత్తపీఠాధిపతి బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరణ్ శర్మ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అమావాస్య మంగళవారం సందర్భంగా విశిష్టత రోజు సందర్భంగా గురూజీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రాజానగర్ నరసింహాస్వామి ఘాట్ రోడ్డులో ముఖద్వారం వద్ద లక్ష్మీనరసింహాస్వామిని దర్శించుకున్నారు. పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు కృష్ణారావు, బాలకృష్ణారెడ్డి, మహేష్‌గౌడ్, దయాకర్ యాదవ్ ఉన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

తర్లుపాడు: ఈ నెల 14న ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి అధ్యక్షన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.నరసింహులు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీ, మండల అధికారులు హాజరుకావాలని మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

రైతు ప్రయోజనాల కోసమే రైతు బజార్

- దర్శిలో రూ.80 లక్షలతో రైతు బజార్‌కు శంకుస్థాపన
- హాజరైన ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



రైతు బజార్ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: ఆరుగాలం కష్టంచి పని చేసే రైతుల ప్రయోజనాల కోసమే రైతు బజారు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక కురిచేడు రోడ్డులో రూ.80 లక్షలతో రైతు బజారు ఏర్పాటుకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వేణుగోపాల్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సామాన్యులకు తక్కువ ధరలకు కూరగాయలు, సరుకులు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 46 మంది రైతులు ఉపయోగించుకునేలా 46 రూమ్‌లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు తక్కువ ధరలకు కూరగాయలు అందడమే కాకుండా రైతులు నేరుగా తమ పంటలు ఇక్కడ అమ్ముకోవచ్చని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు రైతు భరోసా, రైతులకు భీమా వంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని చెప్పారు. మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు బజారు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వార్డు కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరి బాబూరావు, ఆవుల శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ సైదా, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, నాయకులు పుట్ట రవి, జగన్, పొశం జయశింహారావు, మజ్జువలి, గోను నారాయణరెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నారాయణ, యాతం రమణారెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాలు, ఆర్‌బీకేలు ప్రారంభం



పొట్లపాడులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

కురిచేడు: మండలంలోని పొట్లపాడు, కురిచేడు-2, కల్లూరు గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం ప్రారంభించారు. పొట్లపాడు సచివాలయం, రైతు భరోసా, కల్లూరు గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు భరోసాతో పాటు కురిచేడు-2 పరిధిలోని గ్రామ సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన గ్రామ స్వరాజ్యంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి సిబ్బందిని గ్రామాలకు పంపి ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తున్నారన్నారు. ఆయన వెంట జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరు వైపీ సుబ్బయ్య, పడమర గంగవరం, కల్లూరు, పడమరకాశీపురం, కురిచేడు సర్పంచ్‌లు కాసు భాస్కర రెడ్డి, నక్కా రామకృష్ణ, సాదం రాజేశ్వరి, కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, ఎన్ఎస్‌పీ అగ్రహారం, కురిచేడు సొసైటీ ప్రెసిడెంట్లు ఆరె శ్రీనివాసరావు, పోతిరెడ్డి నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాశయ్య, మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, నాయకులు ఆవుల వెంకటరెడ్డి, మిల్లర్ బుజ్జి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, నారాయణరెడ్డి, వడ్డె మాలకొండయ్య, షేక్ మస్తాన్‌వలి, ఏపీ సాంబయ్య, మారెల్ల కాశీ చెన్నకేశవులు, మారెళ్ల రామాంజనేయులు, వేమా ఆంజనేయులు, చౌడయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సాదం నాసరయ్య పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన



యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సీతారామయ్య

గిద్దలూరు రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.సీతారామయ్య ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులకు మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీతారామయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా ఓటర్లు ఎలా ఓటు హక్కు వినియోగించుకునే విషయాలపై పార్టీ నాయకులకు వివరించారు. ఓటు వేసిన తర్వాత యంత్రాలు పనిచేసే విధానం వివరించారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ యంత్రాల ఓటింగ్‌పై పూర్తి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. కొమరోలు తహసీల్దార్ రమాదేవి, బేస్తవారిపేట తహసీల్దార్ వరకుమార్, ఎలక్షన్ డీటీ భారతీబాయ్, వైఎస్సార్, టీడీపీ, బీజేపీ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువగా జగనన్న పాలన

- మాజీ ఎమ్మెల్యే ఉడుముల



తువ్వపాడులో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న ఉడుముల, నాయకులు

కొనకనమిట్ల: ప్రజలకు మరింత చేరువగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని, గడిచిన నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధిపై వాస్తవాలు తెలుసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని తువ్వపాడు గ్రామంలో సర్పంచ్ సీహెచ్. శిలువకుమారి అధ్యక్షతన నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తువ్వపాడు పంచాయతీలో రూ.23 కోట్ల రూపాయల నిధులు నాలుగేళ్లలో ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వర రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొంగటి జెనీఫా, సచివాలయ కన్వీర్ మండలపు శ్రీనివాసులరెడ్డి, యు.వెంకటేశ్వరరెడ్డి, ఇజ్రాయిల్, గ్రామ పార్టీ కన్వీనర్ కుమ్మరి ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నాయుడుపల్లిలో..



నాయుడుపల్లిలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఇతర నాయకులు

మార్కాపురం రూరల్: ప్రజలకు మరోసారి మేలు చేసేందుకు జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాయుడుపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.13 కోట్లు అందించినట్లు తెలిపారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామిని నెరవేర్చారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద ఓబినేనిపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయడం, అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. సచివాలయంలో సంక్షేమ పథకాల పదర్శన బోర్డును, గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. పెద్ద ఓబినేనిపల్లె సర్పంచ్ భర్త వెంకటేశ్వర్లు, చిన్న ఓబినేనిపల్లె సర్పంచ్ వైజా వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, నాయకులు గుమ్మ రవి, గోపు శ్రీనివాసరెడ్డి, గోపు జగదీశ్వరరెడ్డి, మూర్తిరెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బాలినేని పుట్టిన రోజు వేడుకలు

పెద్ద ఓబినేనిపల్లె సచివాలయంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు.



త్రిపురాంతకం: ఎండూరివారిపాలెంలో..

త్రిపురాంతకం: రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి–సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తిరిగి అందరు మద్దతు తెలిపి సీఎంను చేయాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎండూరివారిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కేవీ రావ్, కోటిరెడ్డి, బాలునాయక్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు మహిళ నాయకురాలు సరళ, ఎంపీడీఓ సాంబశివరావు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు

యర్రగొండపాలెం: సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి తమ ఇంటి వద్దకే చేరే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని నరసాయపాలెం సచివాలయం పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయం పరిధిలో అమలు పరిచిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డులు నాయకులు ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికీ వెళ్లి అమలైన సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఏఎంసీ డైరెక్టర్ కందుల సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఎంఈవో-2 శ్రీనివాసులు

మార్కాపురం టౌన్: ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవో-2 శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమిష్టితత్వమే అభివృద్ధి పథంలో నడిపిస్తుందని పాఠశాలకు, అధికారులకు మధ్య వారధిలా హెచ్‌ఎంలు పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఎజెండా ప్రకారం ప్యానెల్ ఇన్‌స్పెక్షన్, యాప్స్ వాడకం, సూపర్ విజన్స్ పాఠశాల సమస్యలు తదితర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. హెచ్‌ఎం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ.. సంస్థాగత నిర్మాణ లక్షణాలను అందిపుచ్చుకుని విద్యార్థుల భావి భవిష్యత్‌కు పునాది వేయాలన్నారు. కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల ఎంఈవోలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

నేటి సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌కు మంత్రి రాక



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరుగనున్న గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌కు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరు కానున్నట్లు పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు సింగా రాజేష్ తెలిపారు. వేడుకల్లో సందేశం అందించేందుకు అంతర్జాతీయ ప్రసంగీకులు విశాఖపట్నానికి చెందిన బ్రదర్ శామ్యూల్ వస్తున్నట్లు చెప్పారు. మండలంలోని క్రైస్తవులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, యలకపాటి ఇశ్రాయేల్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వ పథకాలు



దివ్యాంగుల ర్యాలీలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి

బేస్తవారిపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దివ్యాంగులకు అండగా నిలిచాయని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా పింఛన్‌లు, నివేశన స్థలాలు, గృహాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు పోలూరు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 2016 దివ్యాంగుల చట్టాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు పరచలేదన్నారు. పింఛన్ రూ.6 వేలకు పెంచాలని, ఉపాధి అవకాశాలు, రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. అర్ధవీడు జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయమ్మ, ఎంపీడీఓ టి.పార్వతి, దివ్యాంగుల సంఘ నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, బాలయ్య, భూలక్ష్మి, అల్లూరయ్య పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఉడుముల, అయ్యప్ప మాలధారులు

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం గురుస్వామి ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ పర్యవేక్షణలో అయ్యప్ప భక్తులు విశేష పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ స్వాములకు వైఎస్సార్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఉడుముల గురవారెడ్డి, గాడి కోనేటిరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తురిమెళ్ల విద్యార్థిని

కంభం: మైనంపాడు డైట్ కళాశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో మండలంలోని యర్రబాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి చదువుతున్న పిక్కిలి పావని సంప్రదాయ జానపద నృత్య విభాగంలో ప్రథమ బహుమతి గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. బి.సూర్య వెంకటేష్ పెయింటింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఖాసిం, సంగీత అభినందించారు.

గిరిజన విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎం ట్రస్ట్ మిషన్ చైర్మన్ జె.జాన్ బాబు పాల్గొని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. యర్రగొండపాలెంలో జరుగబోయే రాష్ట్రస్థాయి గిరిజన గురుకులాల ఆట పోటీలకు ముందుగా విద్యార్థులకు స్పోర్ట్ టీషర్ట్స్ అందజేశారు. ఏపీ స్టేట్ ట్రైబల్ కో ఆర్డినేటర్ సింగా నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ నాగశేషారావు, పీఈటీ తులసినాయుడు, ఉపాధ్యాయుడు ప్రతాప్‌నాయక్ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: కార్తీక మాసం అమావాశ్య చివరి రోజున శివాలయంలో ఘటాభిషేకం, కార్తీక వనభోజనాలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్నసముద్రం పంట పొలాల్లో ఉన్న పురాతన శివాలయం వద్ద ఏటా కార్తీక అమావాశ్య చివరి రోజు ప్రత్యేక పూజలు జరిపి వనభోజనాలు, కార్తీక దీపోత్సవం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వెన్నా హనుమారెడ్డి

తపాలా డాక్ సేవకుల నిరవధిక సమ్మె



ధర్నాలో పాల్గొన్న డాక్ సేవకులు



సమ్మె చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

మార్కాపురం: తపాలా శాఖలో గ్రామీణ డాక్ సేవకులు డిమాండ్ల సాధన కోసం మంగళవారం నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొన్నట్లు యూనియన్ డివిజన్ కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన తపాల కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. సీనియారిటీ ఇంక్రిమెంట్లు, గ్రూప్ ఇన్సూరెన్స్, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, డాక్ సేవకులపై వేధింపులు ఆపాలని కోరారు. ఈ నెల 15న పట్టణంలో నిర్వహించే ర్యాలీలో అందరూ పాల్గొనాలని యూనియన్ సహాయ కార్యదర్శి మీరావలి సూచించారు. డిమాండ్లు తీరే వరకు సమ్మె కొనసాగిస్తామని చెప్పారు.

తపాలా ఉద్యోగుల సమ్మె

యర్రగొండపాలెం: న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తపాలా శాఖ ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ మేరకు స్థానిక పోస్టాఫీసు ఎదుట వారు ఆందోళన చేశారు. సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, 8 గంటల పనిభారం కల్పించాలని, 12, 24, 36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, గ్రాట్యూటీ రూ.5 లక్షలకు పెంచాలని తదితర 8 డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని సమ్మెకు దిగారు. కార్యక్రమంలో తపాలా శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు కె.వెంకటాచార్యులు, జీసీఎల్ సుబ్బారావు, ఆర్.రామారావు, షేక్ కమల్ అహ్మద్, ఎంవీ సురేష్, ఎన్.ప్రసాద్, కేబీవీఎస్ మూర్తి, డి.రాంబాబు, ఎం.రామాంజనేయులు, ఎ.చెన్నమ్మ, నరసింహారావు, బీవీ రత్నం, షేక్ సలీం, జి.భాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా బాలినేని పుట్టిన రోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య

కొమరోలు: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొమరోలులోని ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు అక్కి పుల్లారెడ్డి, మోహన్ రెడ్డి, కామూరి శ్రీనివాసులరెడ్డి, రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆలయానికి బూచేపల్లి రూ.1.50 లక్షల విరాళం

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ధూప నైవేద్యం కోసం రూ.1.50 లక్షల విరాళం ఆలయ ధర్మకర్త సన్నెబోయిన హనుమంతరావుకి మంగళవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు అందజేశారు. నూతన ఆలయంలో నిత్యం ధూపనైవేద్యం ఏర్పాటుకు బూచేపల్లి కుటుంబ సభ్యులు నగదు అందజేసినట్లు ఆలయ ధర్మకర్త హనుమంతరావు తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

పొదిలి రూరల్: ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ జె.సుందరరావు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు 99592 25700ను సంప్రదించి సమస్యలు తెలియజేయడంతోపాటు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.